www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 22 అక్టోబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి -రాపూరు: రాపూరు రేంజ్ పరిధిలో అక్రమంగా ఎర్ర చందనం రవాణాకు సిద్ధమవుతుండగా 17 ఎర్రచందనం దుంగలను మహేంద్ర వాహనాన్ని, రెండు ద్విచక్ర వాహనాలతోపాటు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు రాపూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రబా బు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా అటవీ శాఖ అధికారి అవుల చంద్రశేఖర్ ఎర్ర చందనం పోరుమామిళ్ల నుంచి అక్రమ రవాణా జరుగుతున్నదని సమా చారం మేరకు జిల్లాలో ఉన్న నెల్లూరు పరిధిలో 4 రేంజ్ లు ఆత్మకూరు ఉదయగిరి, రాపూరు, నెల్లూరు అటవీ క్షేత్రాధి కారులను అప్రమత్తం చేశారు. నిఘా పెట్టడం తో శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో గోనుపల్లి సెక్షన్ తెగచర్ల అడవి లోపల కోడూరు సరిహద్దు తనిఖీలు చేసి పట్టుకున్నారు. వాహనాన్ని, ఎర్రచందనం దుంగలను ఆదూరాపల్లి తరలించినట్లు రేంజర్ రవీంద్రబాబు తెలిపారు.

తెల్లరాయి మాఫియా ఉలికిపాటు..!

గుట్టుచప్పుడు కాకుండా అందినకాడకు దోచుకుంటున్న తెల్లరాయి మాఫియా ఒక్కసారిగా ఉలికిపడింది. మనన్ని ఎవరు ఏం చేశారు...అంతా మనదే కదా.. అంటూ మళ్లీ రంగంలోకి దిగుతున్నారు. అధికారపార్టీ నేతల అండదండలు ఉండడంతో అధికారులు నోరు మెదపడం లేదు. మా చేతుల్లో ఏం లేదు. ఒత్తిడి ఉంది. అంటూ చేతులు దులు పుకుం టున్నారు. సైదాపురంలో జరుగుతోన్న తెల్లరాయి దోపిడీపై "ప్రజాశక్తి"తోపాటు ఇతర మీడియాలో ప్రచురితమైంది. శనివారం సైదాపురం మండలంలో పలు ప్రాంతాల్లో అటవీ, మైనింగ్ శాఖ అధికారులు పరిశీలన చేశారు. అంతా బాగుందంటూ అక్కడ నుంచి వెళ్లిపోయారు. మా చేతుల్లో ఏం లేదు. ఏం చేయగలం. ప్రభుత్వ సహకారం ఉంటే ఏదైనా చేయగలం అంటూ వెళ్లనట్లు తెలిసింది. అన్ని శాఖల అధికారులు భారీగా జీతాలు నెలుపుకుంటూ కథలు చెబుతున్నారనే విమర్శలున్నాయి. కొందరు అధికారులు సెల్‌ఫోన్ ఆఫ్ చేసుకున్నారు.

- అధికారుల క్వారీల పరిశీలన
- తూతూ మంత్రంగా విచారణ
- అధికారుల సెల్‌ఫోన్లు ఆఫ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అధికార వైసిపి నేతల అండదండలతో సాగుతోన్న సైదాపురం తెల్లరాయి తరలింపు వ్యవహారం ఇప్పుడు చిలికి చిలికి గాలివానగా మారుతోంది. ఇప్పటి వరకు చిల్లకూరు సిలికా మైనింగ్, ఇసుక, గ్రానైట్ మాఫియాల పేరుతో అధికారంలో ఎవరు ఉంటే వారు అడ్డదారులు తొక్కుతున్నారు. ఇప్పుడు వైసిపి నేతల వంతుగా మారింది. సైదాపురంలోని ప్రధాన గ్రామాల నుంచి అటవీ, ప్రభుత్వ పట్టా, డీఫాం పట్టాలలో తెల్లరాయి తవ్వకాలు చేస్తున్నారు. పది మంది వ్యక్తులు మైనింగ్ లీజు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పది మంది లీజు తీసుకున్న భూముల్లో ఎక్కడా తెల్లరాయి ఆనవాళ్లు కనిపించలేదని సమాచారం. ఐదు ఎకరాలు తవ్వకాలు చేసుకుంటామని, ఇన్ని మీటర్ల వరకు మాత్రమే తవ్వకాలు చేస్తామని అనుమతి తీసుకుంటారు. పక్కనే ఉన్నా ఎవరాల భూముల్లో అడ్డంగా తవ్వకాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉండే చిన్న చిన్న వ్యక్తులు కొద్దిపాటి తవ్వకాలు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి మాఫియా, పెద్ద వ్యక్తులు ఇక్కడ గద్దల్లా వాలిపోయారని సమాచారం. జెసిబిలు, హిటాచీలు తీసుకొచ్చి ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేస్తున్నారు. ఇక్కడ నుంచి బండరాళ్లను క్రషింగ్ సెంటర్‌కు తీసుకెళ్లి అక్కడ చిన్నచిన్నవిగా వేసి, చెన్నయ్ అక్కడ నుంచి చైనా తరలి పోతున్నాయి. ప్రతి రోజూ వందల సంఖ్యలో లారీలు వెళుతున్నాయి. బయట నుంచి అధికారపార్టీ నేతలు,స్థానిక నేతలు కలిసి చేసుకుం టుండగా, దీనికి స్థానిక టిడిపి నేతల సహకారం ఉంటుందని తెలుస్తోంది. ఈ రోజు మీది, రేపు మాది అంటూ లెక్కలేసుకుంటున్నారు. స్థానిక ప్రజలు ఎవరూ ఈ వ్యవహారంలో మాట్లాడడం లేదు. ఏ ఒక్క శాఖ దీనికి వ్యతిరేకంగా లేకపోవడం, ఒక వేళ మాట్లాడినా దాడులు చేస్తారనే భయంతో వణికిపోతున్నారు. తమ గ్రామ సంపద తరలిపోతుంటే మౌనంగా చూస్తున్నారు.

సైదాపురం మండలం తమ్ములతలుపూరు వద్ద హిటాచీతో అక్రమ మైనింగ్ దృశ్యం

అధికారులు ఏం చేస్తున్నారు..?

సైదాపురం మండలంలో ఇంత పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్న అందరినీ వేధిస్తోంది. మైనింగ్ అధికారులు నిత్యం తిరిగి ఎక్కడ తవ్వకాలు చేస్తున్నారు.అనుమతి ఉందా ? అక్కడే మైనింగ్ చేస్తున్నారా ? అనే విషయాలు పరిశీలించాల్సి ఉంటుంది. అధికారులు ఇటు వైపు చూడడం లేదు. అధికారపార్టీ నేతలు అంతా మనవాళ్లే అటు వెళ్లొద్దు అని ఆదేశాలు జారీచేసినట్లు అందుకు అనుగుణంగా నడుచు కుంటున్న విమర్శలున్నాయి. అటవీశాఖకు చెందిన భూముల్లోనూ తవ్వకాలు చేస్తున్నారని తెలుస్తోంది. అటవీ శాఖ అధికారులు మౌనంగానే ఉన్నారు. రెవెన్యూ, పోలీసుల తీరు మరీ దారుణంగా ఉంది. అక్రమంగా లారీలు తరలిపోతున్నా, ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేస్తున్నా కన్నెత్తి చూడడం లేదని సమాచారం. తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ, అప్పుడప్పుడు అధికారపార్టీ నేతలు మాట వినని వ్యక్తుల లారీలు, జెసిబిలు, హిటాచీలపై దాడులు చేసినా అక్రమ వాహనాలు పట్టుకున్నామంటూ చెప్పుకుంటున్నారు. కోట్లాది రూపాయల మాఫియా మొత్తం అధికార యంత్రాంగాన్ని భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలుస్తోంది. ఏదో జరుగుతుంది. చూస్తు కూర్చోండి అంతకంటే ఎక్కువ చేయొద్దు అని ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. మేం ఏం చేయలేం. మా చేతుల్లో ఏమీ లేదు అంటూ అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు మాఫియాను చూసి వణికి పోతున్నారు. మనకెందుకు ఎవరిని అడిగితే ఏం చేస్తారో అంటూ భయం భయంగా ఉన్నారు. ఈ మాఫియా ఆగడాలు ఎవరు అరికడతారో చూడాలి.

తిప్పరెడ్డిపల్లి వద్ద టిప్పర్లతో క్రషింగ్ వద్దకు రాయి తరలిస్తున్న దృశ్యం

సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఓటరు జాబితాపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : ఓటర్ల జాబితా సమ్మరీ రివిజన్లో వచ్చిన క్లెయిమ్స్, ఫార్మ్స్ పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలనపి కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఇఆర్ఒ, ఎఇఆర్ఒ లకు సూచించారు. శనివారం తిక్కన ప్రాం గణంలో ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలు, ఎలక్షన్ డి టి లతో కలెక్టర్ ఓటర్ల జాబితా సమ్మరీ రివిజన్ పై సమావేశం నిర్వహించారు.కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన డ్రాఫ్ట్ ఎలక్ట్రికల్ రోల్ ప్రచురిం చాలన్నారు. ఇప్పటి వరకూ వచ్చిన ఫామ్స్ ని పరిష్కరిం చడంలో జాగ్రత్త వహించాలన్నారు. పోలీంగ్ స్టేషన్ల వారీగా క్లెయిమ్స్ పరిశీలించాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ .కుర్మానాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్ఓ వెంకట్ నారాయణమ్మ, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, జిల్లాలోని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎలక్షన్ డిటిలు పాల్గొన్నారు.

మద్యం సీసాలు ధ్వంసం చేస్తున్న దృశ్యం

మద్యం సీసాలు ధ్వంసం

ప్రజాశక్తి-కందుకూరు : ఉన్నతాధికారుల ఆదేశాలు ప్రకారం కందుకూరు ఎస్ఇబి స్టేషన్ పరిధిలో నెల్లూరు అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కష్ణ కిషోర్ రెడ్డి పర్యవేక్షణలో స్థానిక విఆర్ఒల సమక్షంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ మద్యం బాటిళ్లను పట్టణ పొలిమేరలో శనివారం ధ్వంసం చేశారు. మొత్తం 819 మద్యం సీసా లను ధ్వంసం చేశారు. వీటి విలువ సుమారు రూ. 5 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఎస్ఇబి అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కె. కష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అందరు గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, రవాణా చేయడం నేరమన్నారు.ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ డి. మౌలాలి మరియు సిబ్బంది ఎస్. కె. మహ బూబ్ బాషా.బి. వి. సుబ్బయ్య,ఎస్. కె. పోలీస్ బాషా ,ఎస్. కె. సలీం బాషా, డి.ఎం.సి. రంగన్న, అన్నం రాజు ఉన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలు మరువ లేనివని, వారిని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పోలీస్ గ్రౌండ్ లో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ ఎం హరి నారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి,ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎస్‌పి డాక్టరు కె తిరుమలేశ్వర్ రెడ్డి, పలువురు పోలీసు అధికారులు పాల్గొని అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు వుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు నిత్యం రక్షణ కల్పిస్తూ పోలీసులు చేస్తున్న సేవ వెలకట్టలేనిదన్నారు. ఏ వ్యక్తి అయినా నిర్ణీత పని వేళలు, పని దినాలు ఉండాలని కోరుకుంటాడని, ఇందుకు భిన్నంగా 24 గంటలు విధి నిర్వహణలో ఉండే ఏకైక వ్యక్తి పోలీస్ మాత్రమే అన్నారు. జిల్లా ఎస్‌పి, కలెక్టర్ ఆధ్వర్యంలో శాంతి భద్రతలకు విఘాతం లేకుండా ప్రశాంతంగా ఉందని, సమర్ధవంతంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని ప్రశ ంసించారు.

పోలీసు అమరవీరులస్థూపానికి సెల్యూట్ చేస్తున్న మంత్రి

నిరంతరం సేవ చేసేది పోలీసులే..

కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఖచ్చితమైన ఒక చట్టభద్రత ఉండాలని లక్ష్యంతో సైన్యాన్ని, పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఎస్‌పి డాక్టరు కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని లడక్ లో చైనా దురాక్రమణ ఘటనలో రక్తం గడ్డకట్టే చలిలో పదిమంది మన దేశ జవాన్లు పోరాడి మరణించారని, వారి జ్ఞాపకార్థంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నట్లు చెప్పారు. చివరగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పోలీసు పేరెడ్ గ్రౌండ్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఎం .చిరంజీవి రెడ్డి ఉన్నారు.

పటిష్టంగా 'నాడు-నేడు' పనులు

ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యాశాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాలైన నాడు..నేడు పనులు, మిడ్ డే మీల్స్ కార్యక్ర మాలను పక్కాగా నిర్వహించాలని ఆ శాఖ అధికారులకు ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. శనివారం ఆయన ఉమ్మడి నెల్లూరు జిల్లా డిఇఒ, డి వై ఈ ఒ, ఎంఇఒలతో జెడ్‌పి సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా విద్యాశాఖ లో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విద్యాశాఖ అధికారులు వివరిం చారు. అనంతరం ఎంఇఒ లు తమ సమస్యలను తెలిపారు. ఎంఇఒలు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కషి చేస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వేచ్ఛ పథకం ద్వారా విద్యార్థినులకు అందిస్తున్న శానిటరి నాప్ కిన్స్‌ను సంవత్సరానికి ఒకేసారి కాకుండా, ప్రతినెల అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

అంగన్‌వాడీ కేంద్రంలో దసరా వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : ఐసిడిఎస్ ప్రాజెక్టు కందుకూరులోని వలేటివారిపాలెం మండలంలోని అత్తింటివారి పాలెం అంగన్‌వాడీ కేంద్రంలో దసరా సంబరాలు అట్టహాసంగా ప్రాజెక్టు సిడిపిఒ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వేడుకలో భాగంగా వివిధ రకాల బొమ్మలతో ఆకర్షణీయంగా బొమ్మల కొలువును ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా కందుకూరు ప్రాజెక్టు సిడిపిఒ కె.శర్మిష్ట, సూపర్‌వైజర్ సునీత, ప్రథమ్ సుపర్ ట్రెయినర్స్ వెంకట్రావు, త్రివేణి, సర్పంచ్ లక్ష్మమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు రాధ,భారతి,జ్యోతి,రమాదేవి, మనోహర, రాజ్యలక్ష్మి, హైమావతి, ధనలక్ష్మి ఉన్నారు.

కానిస్టేబుల్ రక్తదానం

ప్రజాశక్తి-కందుకూరు : విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం తణప్రాయంగా అర్పించి అమరులైన పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా బ్లడ్ పర్సంటేజ్ తక్కువగా ఉండి పసికర్లతో బాధపడుతున్న ఓ పాపకి అవసరమైన రక్తదానం చేసి పోలీసు అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వన్య. రక్తదానం చేసిన కానిస్టేబుల్ వన్యను పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.

ఇంటూరి రాజేష్ పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని గుడ్లూరులో టిడిపి నాయకుడు పువ్వాడి వేణు తండ్రిగారైన పువ్వాడి చిన వెంకయ్య ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ వేణు ఇంటికి వెళ్లి వేణుని పరామర్శించారు. వేణు కుటుబసభ్యులకు సానుభూతి తెలిపారు.

పలువురికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు మండలపరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్స్ గా పనిచేస్తున్న అలివేలమ్మ, లక్ష్మయ్య, రమణయ్యలకు రికార్డు అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి లభించినట్లు ఎంపిడిఒ నాగేష్ కమారి శనివారం తెలిపారు. బదిలీపై వెళుతున్న ఈ ముగ్గురుకి పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ పరి పాలనాధికారి సుబ్రహ్మణ్యం,ఏ.ఈ(పి.ఆర్) ప్రసాద్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయంలో దసరా సెలవులు సందర్భంగా ఈనెల15 నుంచి 21 వరకు గ్రంథాలయంలో విద్యార్థులకు చదవడం 'మా కిష్టం' కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థుల చేత కథలు చదివించడం కథలు చెప్పించడం.. పాటలు పాడించడం క్విజ్ పోటీ నిర్వహిం చారు. శనివారం విజేతలన విద్యార్థులకు బహుమతులు అందజేవారు.

ఉలవపాడు : ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో శనివారం చదవటం మాకిష్టమైన కార్యక్రమం ముగింపు కార్యక్రమ నిర్వహించినట్లు డి కోటేశ్వరావు తెలిపారు. ముందుగా నిర్వహించిన నీతి కథలు ఇంగ్లీష్ స్టోరీలు జాతీయ నాయకుల చరిత్రలు పిల్లల మానసిక ఆనందం కోసం వివిధ రకాల ఆటల పో టీలు నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. బహుమతులు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికుడు మృతి

నెల్లూరు : స్థానిక పొదలకూరు రోడ్డు సర్కిల్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుడు పసుమర్తి కృష్ణ (49)ని కారు వేగంగా ఢీ కొన్నడంతో మృతి చెందాడు. మృతుడు క్రాంతి నగర్ ప్రాంతంలో నివాసి, శనివారం రోజూ వారీ విధి నిర్వహణలో భాగంగా రహదారిని శుభ్రం చేస్తున్న సమయంలో వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ పి.కృష్ణ అక్కడికక్కడే మరణించారు. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-గుడ్లూరు : పాలవల్లి లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివని సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య పేర్కొన్నారు. గుడ్లూరు మండలం, చిన్న లాటరీ గ్రామంలో పాలవల్లి లక్ష్మీనారాయణ (60) శనివారం మృతిచెందాడు. సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, సిపిఎం గుడ్లూరు మండలం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు ,దామ కష్ణయ్య,కొమరిగిరి అంజయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు, గుడ్లూరు సిపిఎం కార్యదర్శి కే వెంకయ్య, చిన్నలాట రఫీ తదితరులు ఆ గ్రామం చేరుకుని లక్ష్మీనారాయణ భౌతి కాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీనారాయణ చిన్న లాటరీ లో సిపిఎం సభ్యుడుగా చేరి నిరుపేదల సమస్యలపై పోరాటాలు చేశారని సిపిఎం నేతలు తెలిపారు. ఇటీవల కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో సిపిఎం సానుభూతిపరుడుగా లక్ష్మీనారాయణ కొనసాగారు. మృతి చెందారు. లక్ష్మీనారాయణ ఆయన సేవలు అందరికీ ఆదర్శం కావాలని సిపిఎం సభ్యులు కొనియాడారు.

లక్ష్మీనారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

పవన్ కళ్యాణ్‌ను కలిసిన జిల్లా జనసేన నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను జనసేన జిల్లా నాయకులు అమరావతిలోని జనసేన రాష్ట్ర కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు , రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డిలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాల గురించి కాసేపు ముచ్చటించారు. నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గతంలో 470 కిలోల వెండితో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని నాదెండ్ల మనోహర్ ఆవిష్కరణ చేసిన సంగతి తెలిసిందే .ఆ చిత్ర పటాన్ని తాను చూశానని ,బాగుందని పవన్ కళ్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వెండితో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిమను తయారు చేయించి దసరా నవరాత్రుల సందర్భంగా పవన్ కళ్యాణ్ కు బహూకరించారు . గతంలో తయారు చేసిన తన ఫొటో .. నేడు తయారు చేసిన అమ్మవారి ప్రతిమలు చాలా బాగున్నాయి సుజయ్ అంటూ ప్రశంసించారు. అదే విధంగా జనసేన పార్టీ తరపున ఒక్క నెల్లూరు నగరంలో 9570 ఓటర్లను చేర్పించి నందుకు, అదే విధంగా రాష్ట్రంలోనే నెల్లూరు నగరం ప్రథమ స్థానంలో నిలిపినందుకు ఆయన జిల్లా నాయకులకు అభినందనలు తెలిపారు.

పవన్‌ను సన్మానిస్తున్న జిల్లా జనసేన నేతలు

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా ఆరోపించారు. మండలంలోని నరుకూరులో శనివారం ఆటో కార్మికుల సమస్యలపై పోరాడే సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజా పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల అనేకమంది ఆటో కార్మికులుగా మారుతుతున్నరన్నారు. ఈ నేపథ్యంలో ఫైనాన్స్ కంపెనీలలో అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని ఆటోలు కొని జీవనం సాగిస్తున్నారని రాజా తెలిపారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయక పోవడం శోచనీయం అన్నారు.

నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కమిటీ సభ్యులు, శివ, శేషయ్య ,గోపి, గణేష్, దయాకర్, మనోహర్, శీను, వెంకటేష్ మరియు అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని సభ్యత్వాలు నమోదు చేశారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

తోటపల్లిగూడూరు : రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యాంగా ఉండాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చింతోపు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 6 కోట్లకు పైగా ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య చికిత్సలు పొందారని తెలిపారు. ఇది వైసీపీ ప్రభుత్వం సాధించిన సరికొత్త రికార్డు అని మంత్రి పేర్కొన్నారు. తొలుతు మంత్రి తోటపల్లిగూడూరు గ్రామంలో88.70 లక్షలతో పలు అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రూ 10 లక్షల టీటీడీ నిధులతో నిర్మించిన శ్రీ మాతా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి మంత్రి కాకాణి భూమి పూజ చేశారు.గ రూ. 17.50 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను మంత్రి ప్రారంభించారు. అభివద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి గోవర్ధన్ రెడ్డికి ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. కార్యక్రమాల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు, మాజీ జెడ్పిటీసీ చిరంజీవి గౌడ్, పాకం ప్రవీణ్, ఈదూరు రామాచార్యులు, అన్నం హరిప్రసాద్, సంధ్యారాణి ఉన్నారు.

కందుకూరు : కందుకూరు అర్బన్ పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక శ్రీరామ కాలనీ సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలకు షాదీఖానా వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకు వైద్యం అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల ప్రతి కుటుంబ గడపలో ఆరోగ్యం వెల్లి విరవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ పథకం అమలు చేస్తున్నా రన్నారు.ఎంఎల్ఎ మాను గుంట మహీధరరెడ్డి గారి పర్యవేక్షణలో నిపుణులైన వైద్యులతో స్త్రీల వైద్య నిపుణులు పిల్లల వైద్యనిపుణులు కంటి వైద్యులతో పాటు జనరల్ వైద్య నిపుణులు కూడా క్యాంపులో సేవలందించారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడారు. మున్సిపల్ డి ఈ రమేష్ హెల్త్ ఆఫీసర్ బషీర్ సచివాలయం కన్వీనర్లు దేవరకొండ ఆదిలక్ష్మి యన్.రమేష్ హాఫిజ్ ఉన్నారు.

లింగసముద్రం మండలం, పెద్దపవనిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మరియమ్మ, డాక్టర్ ప్రసాద్

లింగసముద్రం : మండలంలోని పెదపవని -1 సచివాలయం పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పెదపవనిసర్పంచ్ మందా మరియమ్మ, జడ్‌పిటిసి సలహాదారులు, వైసిపి నాయకులు డాక్టర్ చెన్ను ప్రసాద్ హాజరై ప్రారం భించారు. డాక్టర్ చెన్ను ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు మేరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి ఇలాంటి కార్యక్రమం చేపట్టారన్నారు. అనంతరం డాక్టర్ అనూరాధ,డాక్టర్ వర్షిత,డాక్టర్ సాహితి, డాక్టర్ షాజుద్దీన్,డాక్టర్ సమీర్ వివిధ వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపిడిఓ శేషుబాబు, సిహెచ్ఓ శ్రీనివాసులు, సూపరిండెంట్ కట్టా శ్రీనివాసులు, ఉప సర్పంచ్ దశరధరామమూర్తి పాల్గొన్నారు.

ఉలవపాడు : మండలంలోని బద్దిపూడి గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం బద్దిపూడి గ్రామ సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ మాను గుంట మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, వైద్యాధి. కారులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : మంగళగిరిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమం స్ఫూర్తితో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రణాళికలు రూపొం దించారు. అందుకోసం నియోజకవర్గంలోని మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించేలా ఏర్పాట్లు చేశారు. మొదటి బ్యాచ్ కింద 60 మంది మహిళలకు రెండు నెలల పాటు శిక్షణ నిమిత్తం ఆగస్టు 21వ తేదీన నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంలో తరగతులు ప్రారంభించారు. శనివారంతో మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తయింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలంతా నాగేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. ఆయన చేత కేక్ కట్ చేయించి, ఉచితంగా శిక్షణ ఇప్పించినందుకు కతజ్ఞతలు తెలియజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో కుటుంబాన్ని పోషించుకుని, ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్న ఆలోచనతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. మంగళగిరిలో లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమమే తనకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్ కు శిక్షణ పూర్తయిందని, ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని నాగేశ్వరరావు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ, తమకు నాగేశ్వరావు గారు ఎంతో ఉపకారం చేశారని, ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు. పతినిధి షేక్ రఫీ, ట్రైనర్స్ లలిత, యాస్మిన్ ఉన్నారు.

అధిష్టానం సంస్కారం నేర్పింది..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : టిడిపి అధిష్టానం సంస్కారం నేర్పిందని దీంతో ప్రతి ఒక్కరినీ గౌరవించే సాంప్రదాయంతో పాటు అందరినీ సమానంగా చూస్తామని వైసిపి నేతల నోటికి బూతు మాటలు తప్ప సంస్కారంగా మాట్లాడే నైజం వారికి లేదని టిడిపి బీసీ సంఘం అధ్యక్షులు కప్పిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో నగిరి అధ్యక్షురాలు కపిరి రేవతితో కలిసి ఆయన శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని సంస్కారంగా మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. తనపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు వైసీపీ వైపునకు రావాలని ప్రలోభాలు పెట్టిన వెళ్లలేదన్నారు. ప్రాణాలు పోయిన టిడిపిని వీడే ప్రసక్తే లేదన్నారు. అభివద్ధి పనులు, పేద ప్రజలకు సహాయం చేయలేని వారు పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. కరోనా సమయంలో పేద ప్రజలకు సహాయం అందించి మానవత్వం చాటుకున్నారన్నారు. నెల్లూరు నగరాన్ని అభివద్ధి బాటలు వేసింది నారాయణ సహకారంతోనేనన్నారు. టిడిపి నేతలను భయపెట్టి ప్రలోభాలకు గురిచేసి వైసీపీలో చేర్చుకుంటున్నది నిజం కాదా నన్నారు. కార్యక్రమంలో టిడిపి బీసీ నేతలు ప్రసాద్ యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, వెంకయ్య యాదవ్, గోపి యాదవ్, సుధీర్ యాదవ్, సుమన్ యాదవ్, మణికంఠ, మనోజ్, సునీల్ ఉన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తాగునీటి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఇఒపి ఆర్ అండ్ ఆర్‌డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాపిరెడ్డిపాలెం దళితవాడలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామస్తులు శనివారం నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి, కార్యదర్శి ప్రసాద్‌ను అప్రమత్తం చేసి యుద్ధ ప్రతిపదికన తాగునీటి సమస్యను పరిష్కరించారు. అయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులపై దష్టి కేంద్రీకరించి పరి ష్కారానికి కషి చేస్తామన్నారు.

సంఘమిత్ర సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-సంగం : స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో గ్రామ అధికార పునరుద్ధరణ కార్యక్రమం యాక్షన్ ప్లాన్, జిపిడిపి కార్యక్రమంపై శనివారం సంఘమిత్ర సిబ్బందికి ఎపిఎం విజయలక్ష్మి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యంలో భాగంగా బడిబయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం, బాల్య వివాహాలను అరికట్టడం, తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి మంచి ఆహారం అందించేందుకు అవగాహనా కల్పించడం వంటి వాటిపై వారికి శిక్షణ నిర్వహించారు. అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించారు.

జగనన్ననే సిఎం చేసుకుందాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో నాలుగేళ్ల పరిపాలనలో ప్రభావంతో ఆర్థికంగా రాష్ట్రం దెబ్బతిన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఆగిపోకుండా అందజేశారని పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా నవరత్నాల పథకాలు అందించిన మంచి మనసున్న జగనన్ననే మళ్లీ సిఎం చేసుకుందామని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు సంగసాని గురుమోహన్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో ఆత్మకూరు అర్బన్, రూరల్ గృహసారథులు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుమోహన్ మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న ఎపి నీడ్ జగన్ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి వివరించాలని ఆయన కోరారు. మహిళలు, రైతులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలు, ఆటోవాలాలు, ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఏదోక సంక్షేమ పథకాన్ని అందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలనపై ప్రజల్లో మంచి స్పందన ఉందని ఆ సంక్షేమాలను మరోసారి ఇంటింటికి వెళ్లి వివరించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలు గృహసారథులేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, బట్టేపాడు సొసైటీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, పట్టణ, రూరల్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన రాష్ట్ర పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ది.వి శివరాం పాల్గొన్నారు.లోకేష్‌తో ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది.

గౌడ్‌లకు అన్యాయం జరిగితే సహించం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : గౌడ కులం వారికి అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని గౌడ్ సంఘం నేత ముత్యంగౌడ్ తెలిపారు. మండలంలోని గంగపట్నంలోని చెరువులో అనాదిగా సాగు చేసుకుంటున్న బలహీనవర్గాల రైతు మారుబోయిన జనార్దన్ గౌడ్ పొలంలో కేవలం రాజకీయ కక్షతో మట్టిని అక్రమంగా తరలించడంతో, శనివారం జిల్లాలోని అన్ని పక్షాల అన్ని పార్టీల గౌడ సంఘాల నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో గౌడ కులస్తుల ఓట్లు దాదాపు 50 వేలు వరకు ఉన్నాయని, ఎంఎల్ఎ ప్రసన్న కుమార్ రెడ్డి ఈ విషయం దృష్టిలో పెట్టుకొని స్థానిక సమస్యను సానుకూలంగా పరిష్కరించి రైతుకు న్యాయం చేయాలని కోరారు. జిల్లాలో గౌడులకు అన్యాయం జరిగితే టాస్క్ ఫోర్స్ ద్వారా ఉద్యమానికి ప్రాణత్యాగానికే సిద్ధమని నేతలు పేర్కొన్నారు. సమావేశంలో వైసిపి, టిడిపి, బిజెపి, జనసేనకు చెందిన గౌడ సంఘాల ప్రతినిధులు మన్యం చిరంజీవి గౌడ్, కుడుముల నాగేశ్వరరావు, తాతా సుబ్బారావు, అన్నం శ్రీనివాసులు గౌడ్, పెంపులూరు భాస్కర్ గౌడ్, నాసిన భాస్కర్ గౌడ్, ఓసూరు నారాయణ గౌడ్, మన్యం రాముగౌడ్, మన్నెం కిరణ్‌గౌడ్, కేశవులుగౌడ్, అన్నం వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ఉదయగిరి రోడ్ ప్రగతి నగర్ బి.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం కావలి సోషల్ రిఫార్మర్స్ నూతన కమిటీ ఎన్నికైంది. ఈ కమిటీలో పట్టణంలోని నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ (ఎన్‌జిఒ) నిర్వాహకులు ఈ కమిటీని ఒకే వేదికపై ఎన్నుకున్నారు. కావలి సోషల్ రిఫార్మర్స్ కమిటీ అధ్యక్షులుగా చేవూరు చిన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీ మొఘల్ సలీమ్ బేగ్, సెక్రెటరీ తోట వెంకటేశ్వర్లు, కోశాధికారి దిలీప్ కుమార్ రాయపాటి, ఉపాధ్యక్షులు మాకినేని అరుణ, సయ్యద్ జలాని భాషా, షేక్ ఖాదర్ భీ, దామ మధుసూధన్ రావు, సహాయ కార్యదర్శులు పేరూరి వెంకట సాయితేజ, షేక్ జమీర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు షేక్ రఫీ అహ్మద్, నందిపాటి రమేష్, సోమిశెట్టి బ్రహ్మయ్య, ప్రోగ్రాం కో- ఆర్డనేటర్ వై.కిరణ్, దావులూరి నరసమ్మ, మీడియా ఇన్‌ఛార్జి వినయ్‌కుమార్ ఎన్నుకున్నారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన చేవూరు చిన్న మాట్లాడుతూ సమాజంపై అంకితభావంతో బాధ్యత యుతం గా, సేవాగుణం కలిగి సమాజంలో ఉండే పేదనాలపై రుగ్మతులపై రూపుమాపడమే లక్ష్యమని, కల్మషం లేని నిస్వార్థమైన సేవ చేయాలని ఏక కంఠంతో ఈ కమిటీ ఏర్పడిందన్నారు.

ఉదయ్ భాస్కర్‌కు నివాళులు

ప్రజాశక్తి-కావలి : కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లె ఉదయ్ భాస్కర్ ఆదరణ కూడిక కార్యక్రమం శనివారం పట్టణంలోని మన్నెం గోపాలకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించారు. కావలి టిడిపి నాయకులు దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కావ్యకృష్ణారెడ్డి మాట్లాడుతూ మిత్రుడు ఉదయ్ భాస్కర్ మృతి చాలా బాధ కలిగించిందన్నారు. కావలి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు కావలి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని ఉదయ్ భాస్కర్ సేవలు కావలి పట్టణం ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు పాల్గొని ఉదయ్ భాస్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

జనసేనలో మహిళలు చేరిక

ప్రజాశక్తి-కావలి : కావలి జనసేన వీర మహిళా విభాగంలోని వెంగలశెట్టి కళ్యాణి, కావలి ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి, శనివారం జనసేన పార్టీలో చేరిన మహిళలు, నాయకులకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కావలి నియోజకవర్గం ఇంత మంది మహిళా కార్యకర్తలు పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడేందుకు జనసేన సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళ్యాణి, చంద్రకళ, గౌసినిస తదితర వీర మహిళలు మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, యువత నాయకుడు రఘువర్మా, కావలి అధికార ప్రతినిధి, రిషికేశ్, కెవిఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆత్మకూరు ఇన్‌ఛార్జి, నలిశెట్టి శ్రీధర్ తదితరులు మాట్లాడారు. సీనియర్ నాయకులు రవి, జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, హరిరెడ్డి, కెవిఎస్ జిల్లా అధ్యక్షులు సుధా మాధవ్, కెవిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీధర్, కెవిఎస్ వీర మహిళ భవాని, అలా శ్రీనాథ్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వెంకీ, బాబూరావు, కృష్ణయ్య, వెంకయ్య, ప్రవీణ్, సుధీర్, శ్రీనాథ్, మస్తాన్, మల్లీ, జాని పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం వెలికితీత

ప్రజాశక్తి-కోవూరు : తన ఇద్దరు స్నేహితులతో కలిసి పెన్నానదిలో సరదాగా ఈత ఆడేందుకు వచ్చిన వ్యక్తి ప్రమాదవశాత్తు నదిలోని సుడిగుండంలో కొట్టుకొనిపోయాడు. గల్లంతైన సంఘటన మండలంలోని పోతిరెడ్డిపాళెం వద్ద శుక్రవారం చోటుచేసుకున్న సంఘటన విధితమే. నెల్లూరు నగరంలోని బాలాజి నగర్‌కు చెందిన పి. హరికష్ణ(42) ఇద్దరు స్నేహితులతో కలిసి పెన్నానదిలో ఈత కొడుతూ గల్లంతైనాడు. శనివారం గజ ఈతగాళ్లు, బోటు సహాయంతో మృతదేహాన్ని వెలికి తీసినట్లు ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ తెలిపారు. మృతదేహాన్ని కోవూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

పోతిరెడ్డిపాళెం వద్ద ఉన్న పెన్నా నది వద్ద కొన్ని ప్రాంతాల్లో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరారు.పోతిరెడ్డిపాళెం వద్ద ఉన్న శ్మశాన రోడ్డు, ఇటీవల పెన్నా ఒడ్డున నిర్మించిన శివాలయం వద్ద ఉన్న చోట్ల ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-మర్రిపాడు : గ్రామీణ ప్రాంతాలలోని పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టిందని వైసిపి సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు అన్నారు. శనివారం జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాన్ని అల్లంపాడు సచివాలయంలో కన్వీనర్ షేక్ మౌలాలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనలు సలహాలు ఇస్తున్నారన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి స్పెషలిస్టు డాక్టర్లు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నాయకులు జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగేంద్ర, వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, అల్లంపాడు ఉపసర్పంచ్ వెంకట రమణమ్మ, జిల్లా వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాసులు యాదవ్, మండల వైద్యాధికారి డాక్టర్ కల్యణ్, ఎంహెచ్ఒ కొండారెడ్డి, నాయకులు గువ్వల వెంగలరెడ్డి, గూడల శ్రీనివాసులు ఐసిడిఎస్, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పేదవారి కుటుంబ సంపూర్ణ ఆరోగ్యానికి కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ సచివాలయం ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఈశ్వరమ్మ మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల విద్య, వైద్యం రైతాంగంపై పాటుపడే వ్యక్తి నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేటి యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గుండె తదితర జబ్బులు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి ఎక్కడైనా కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి దని, అదే తరహా జగన్మోహన్ రెడ్డి నేటి కార్పొరేట్ వైద్యం ఇంటివద్దకే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చేపట్టే ప్రతి పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ అభినందనలు తెలుపుతున్నారన్నారు. మళ్లీ ఇలాంటి పథకాలు అవినీతి లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేసే ముఖ్యమంత్రిని 2024లో జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మల్లికార్జున, సర్పంచులు సత్తెనపల్లి వరలక్ష్మి, గౌస్ మొహిద్దీన్, ఎం తిరుపతి, వైద్యులు శివ కల్యాన్, పంచాయతీ కార్యదర్శి నాగూర్ బీ, సీనియర్ నాయకులు అశోక్ కుమార్, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, కిషోర్, గురవయ్య, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : సామాన్యునికి కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ అలీ అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని జి కొండారెడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ముంగిట వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందాలని ఆయన కోరారు. అనంతరం అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివ, ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ, సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, సర్పంచ్ కుమ్మిత ప్రతాపరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి సిద్దయ్య, దాసరి ఎర్ర ఓబయ్య, జక్కం శ్రీనివాసులరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తాతపూడి అభిసోలం, పలువురు డాక్టర్లు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక జెడ్‌పి హై స్కూల్‌లో శనివారం ఎంపిడిఒ గోపి, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్ష వైద్య శిబిరంలో వైద్య బృందం ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను, వైద్యులు రోగులకు నిర్వహించే వైద్య పరీక్షలను వారు పరిశీలించారు. అలాగే హెల్ప్ డెస్క్‌లను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గూర్చి వారు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అందరం అండగా నిలబడి రుణం తీర్చుకుందాం అని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 12, 13 వార్డులకు సంబంధించి సాయిబాబా మందిరం సమీపంలోని మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, సతీమణి ఆదిలక్ష్మిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సురక్ష కార్యక్రమానికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వివిధ వ్యాధులపై వచ్చిన రోగులకు వైద్య పరిషత్ నిర్వహించి నాణ్యమైన చికిత్సను అందించి మందులు పంపిణీ చేయాలని ఎంఎల్ఎ వైద్యులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగనన్న అమలుపరుస్తున్నారన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని తెలిపారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం రోగులకు వరమన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగనన్నను మళ్లీమళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో 12వ వార్డు ఇన్‌ఛార్జి చేవూరు కిరణ్, పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైసిపి నాయకులు పుల్లా శ్రీనివాసుల రెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, అమర యాదగిరి గుప్త, గంధం ప్రసన్న ఆంజనేయులు, అక్కిలిగుంట మాల్యాద్రి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఈతముక్కల చంద్ర శేఖర్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కొత్తూరు హైస్కూల్‌లో శని వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నేత కైలాసం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద ప్రజలకి ఉచిత వైద్యం అందాలన్నారు. 14 రకాల ల్యాబ్ టెస్టులు ఇక్కడ చేయబడునని, అవే ల్యాబ్ టెస్టులు ప్రయివేట్ హాస్పిటల్‌లో చేయించుకుంటే రూ.5వేల నుండి రూ.10వేల వరకు ఖర్చవుతుందని తెలియజేశారు. ఇక్కడ పేద ప్రజలకు ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేయడం ప్రజలకు ఒకవరం లాంటిదని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ముందస్తు చర్యలో భాగంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యభద్రతకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఉపయోగమని పోతిరెడ్డి పాలెం పంచాయతీ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి అన్నారు. శనివారం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు.ఇలాంటి కార్యక్రమం ద్వారా ప్రజలు ముంగిటే ఉచిత వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడం ఒక వరమని అన్నారు, సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు, ఎంపిడిఒ శ్రీహరి అధ్యక్షతన జరిగింది. వైస్ ఎంపీపీ శివుని నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఏపీ లో పెట్టిన వైద్య సదుపాయం ఏ రాష్ట్రంలో లేదన్నారు. ప్రజల సంక్షేమంలో ఇది ఒక భాగమని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మెన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైద్యాధి కారులు, పిఎసిఎస్ చైర్మెన్ రామి రెడ్డి మల్లికార్జున రెడ్డి, జొన్న వాడ ట్రస్ట్ బోర్డు మెంబెర్ తిరుమూరు సుప్రజ, ఎంపిపి పార్వతి, జెడ్‌పిటిసి శ్రీలత, హైటెక్ ఫార్మా అధినేత నలుబోలు వెంకటరమణారెడ్డి, మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, గాజుల మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించమంటే దాడులా..!

ప్రజాశక్తి-దగదర్తి

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరితే తమపైనే దాడులు నిర్వహిస్తున్నా రని మండలంలోని చెన్నూరు పంచాయతీ పరిధిలోని సిద్ధారెడ్డిపాలెం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కోటా కృష్ణారెడ్డి, రాఘవరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిందని, వారం నుంచి నీటిని వదలకుండా ఇబ్బంది పెడుతున్నారని సమస్యను పరిష్కరించమని సచివాలయ కార్యదర్శికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ ఫిర్యాదుపై సర్పంచ్ వర్గీయులు ఆగ్రహించి నోటికి వచ్చినట్టు తమపై దుర్భాషలాడి, మూకుమ్మడిగా మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిలో సర్పంచ్ భర్త బూకే వెంకట రమణ నాయక్, నాగేశ్వరరావు నాయక్, హరినాయక్, ప్రసాద్ నాయక్, సర్పంచ్ సునీత, సుశీలమ్మలు దాడి చేసి గాయపరిచారని వారు కన్నీరు మున్నీరయ్యారు. ఈ దాడికి వ్యూహం రచించిన వడ్డేటి సురేష్ నాయక్ మాటలు విని పోలీసు వ్యవస్థ తమపై అన్యాయంగా అట్రాసిటీ కేసు నమోదు చేయటం ఎంతవరకు సమంజసమని బాధితులు వాపోయారు. తాము చెప్పేది వినకుండా అన్యాయంగా పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేయటం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసి, తాము గాయాల పాలైతే కేసు కూడా తమపైనే నమోదు చేయడం దారుణంగా ఉందన్నారు. పోలీసులు తమకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి అట్రాసిటీ కేసును తొలగించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

'కాకర్ల' వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి : దుత్తలూరు మండల పరిధిలోని వెంగనపాలెం గ్రామంలో శనివారం 151వ రోజున టిడిపి నియోజకవర్గ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఎన్‌టిఆర్ సంజీవని రథంతో ఉచిత వైద్య సేవలను అందించారు. అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 112 మంది గ్రామస్తులను వివిధ ఆరోగ్య సమస్యలను డాక్టర్లు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉచిత వృత్తి విద్య శిక్షణలో భాగంగా మహిళల అభివృద్ధికి తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసి మహిళలకు బ్యూటిషన్ టైలరింగ్ మూడవ బ్యాచ్ శిక్షణ యువతకు ఉచిత కార్ డ్రైవింగ్ అందిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా పెళ్లి కానుకలు ఆరోగ్య సమస్యలకు ఆర్థికసాయం అందజేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. అనంతరం అన్న క్యాంటీన్‌తో 179వ రోజు 626మంది తమ ఆకలిని తీర్చినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

'మేరీ మిట్టీ -మేరా దేశ్'

ప్రజాశక్తి-కావలి రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నా భూమి – నా దేశం నేలతల్లికి నమస్కారం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధి లోని రాజువారి చింతలపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విచ్చేశారు. గ్రామ సర్పంచ్ పేముల రాజేంద్ర ఆధ్వర్యంలో ముందుగా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎంతోమంది తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మన భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కథలను నేడు పిల్లలకి తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే నా భూమి –నా దేశం కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో నిర్వహించి అన్ని పంచాయతీల్లో మట్టి సేకరించి ఆ మట్టిని ఢిల్లీకి పంపుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన పిల్లల భవిష్యత్తు కోసం

ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

దాదాపు రూ.54 వేల కోట్లు పిల్లల చదువుకు ఖర్చు పెట్టారని, అంటేనే ఒక్కసారి ప్రతీ అక్క చెల్లెమ్మలు, పెద్దలందరూ ప్రస్తుతం ఏ విధంగా ఆ స్కూల్స్ మార్పు చెంది ఉన్నాయో అందరూ తప్పకుండా ఒకసారి పోయి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో పెన్షన్ తీసుకోవాలంటే పంచాయతీలు, స్కూల్స్, ఎంపిడిఒ కార్యాలయాలు చుట్టూ తిరిగే వారని, ఇప్పుడు అటువంటిదేమీ లేకుండా వలంటీర్లు ఒకటవ తేదీనే మీ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని తెలియజేశారు. రేషన్ కూడా ఇంటి వద్దకే వస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎవి కృష్ణమోహన్, ఎపిఎం కాంతారావు, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయుడు రాంప్రసాద్, దామిశెట్టి సుధీర్ నాయుడు, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన ఆర్‌డిఒకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

ఆర్‌డిఒగా మధులత బాధ్యతలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారిగా కె.మధులత శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌డిఒల బదిలీల్లో భాగంగా ఆత్మకూరు ఆర్‌డిఒగా విధులు నిర్వహిస్తున్న సాధు కరుణ కుమారిని విజయవాడలోని సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టర్ చేయగా, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న కె.మధులతను ఆత్మకూరు ఆర్‌డిఒగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆమె తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆర్‌డిఒ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులోని కలెక్టర్ హరి నారాయణన్ ను మర్యాదపూర్వకంగా కలిసి వచ్చినట్లు తెలిపారు. ఆమెకు ఆత్మకూరు ఆర్‌డిఒ సిబ్బంది ఎఒ సుభద్ర, తహశీల్దారు సుధాకర్ రావు, డిటి రాజేష్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

మేకపాటికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-జలదంకి

ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి వేములపాడు సర్పంచ్ బోడి మల్ల కృష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. శనివారం వేములపాడు సచివాలయం పరిధిలో వేములపాడు ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందనే విషయాలను తెలియజేస్తూ, అందరి సమస్యలను తెలుసుకుంటూ అధికారులతో మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ సతీష్ బాబు, వ్యవసాయ అధికారిణి శైలజ, పిఆర్ఎఇఇ వాణి, సర్పంచులు రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్ బాబు, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, డైరెక్టర్లు ఇస్క మదన్ మోహన్ రెడ్డి, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, ఒంటేరు రామచంద్రారెడ్డి, గుమ్మిడి రమేష్, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, దామెర్ల దేవదాసు, అన్నిశాఖల అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించిన ఇంటింటి సర్వేను శనివారం సచివాలయం బిట్ -2 సిహెచ్ఒ నాగార్జున, ఎఎన్ఎం జయలక్ష్మి, వలంటీర్ రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శి ప్రసన్న సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబంలోని వ్యాధులను గుర్తించి 25వ తేదీ మండల కార్యాలయం ఆవరణంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తరలి వచ్చేందుకు టోకన్లు అందజేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ఇంటింటా తిరిగి సర్వే నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

వలంటీర్లు, గృహసారథులతో సమావేశం

ప్రజాశక్తి-జలదంకి

వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జమ్మలపాలెం గ్రామ పరిధిలో ఉన్న ఎస్.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో మండలంలోని వలంటీర్లు, గృహ సారథులతో సమీక్ష సమావేశం మండలంలోని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి హాజరయ్యారు. నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు వలంటీర్ల బాధ్యతలపై అవగాహన కల్పించారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రంలో సుభిక్షమైన పాలన ప్రజలకు అందుతుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని అన్నారు. నాయకులు పల్లె నిద్ర కార్యక్రమంలో వలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు తెలియజేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. సొసైటీ డైరెక్టర్ ఇస్క మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ నాయకుల విభేదాలు విడనాడాలని వచ్చే ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా రాజగోపాల్ రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎగా గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, డైరెక్టర్ గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, సర్పంచులు రావి ప్రసాద్ నాయుడు, గండు వెంక రెడ్డి, బుర్రి శ్రీవేణి, బోడి మల్ల కృష్ణారెడ్డి, నాయకులు సురే శేషారెడ్డి, గుమ్మిడి రమేష్, కాకాని మహదేవయ్య, వల్లంరెడ్డి నర్సారెడ్డి, దామెర్ల దేవదాసు, వట్టికాల బాలయ్య, మండల రైతు అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

IN THE COURT THE III ADDL. DISTRICT JUDGE : NELLORE
E.P.No. 100 / 2017
Arbitration Case No. 872 / 2014
M/s.Shriram City Union Finance Ltd., Rep.by its GPA Holder, Nellore. - Award Holder
Vs
1. **Guvvaji Ramesh Naidu** and 3 others - J.Drs
Notice
To,
JDR-1. **Guvvaji Ramesh Naidu,** S/o **Subbaiah,** residing at D.No.10-3-1603, 1st street, Haranathapuram, Nellore.
JDR-4. **Guvvaji Abhilash,** S/o **Ramesh,** residing at D.No.10-3-1603, 1st street, Haranathapuram, Nellore.
పై నెంబరున అవార్డు హోల్డర్ జప్తుకాబడిన జె.డి.ఆర్స్ తాలూకు స్థిరాస్తిని వేలంకు కోరినందున, సదరు ఇ.పి.లో మీకు సేల్ నోటీసు (66 నోటీసు) నిమిత్తం **తే03-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
డి.ఎస్.వి.రామకృష్ణ కుమార్, బి.కాం., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 734 / 2021
Union Bank of India, Muthukuru Branch, Nellore District, represented its **Branch Manager** - Plaintiff
Vs
BommisettyBala Veerendhranath - Defendant
Notice
To,
Bommisetty Bala Veerendhranath S/o **B.Dharma Rao,** residing at Nelaturu Village, Muthukur Mandal, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 830 / 2021
UCO Bank, represented its **Branch Manager** , Brindavanam, Nellore City, SPSR Nellore District. - Plaintiff
Vs
1. **Shaik Ismail** and another - Defendants
Notice
To,
D1. **Shaik Ismail,** S/o **Sk. Abdul Khuddusu,** residing at D.No.24-1-516, Mulapet, Nellore.
D2. **Varagani Amarajyothi,** W/o **Sk. Ismail,** residing at D.No.24-1-516, Mulapet, Nellore.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే10-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 329 / 2022
Union Bank of India, Muthukuru Branch, Nellore District, represented its **Senior Branch Manager** - Plaintiff
Vs
Chinthala Sireesha - Defendant
Notice
To,
Chinthala Sireesha, W/o Sasidhar, D.No.1-21, Karnala Street, Near Shivalayam, Krishnapatnam, Muthukur Mandal -524344, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే10-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.